www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 19 మార్చి 2025

5

వైఎస్ఆర్



## డయల్ యువర్ డిఎంలో సమస్యలు పరిష్కరిస్తాం

### - ఆర్‌టిసి కడప డిపో మేనేజర్ డిల్లేశ్వరరావు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

డయల్ యువర్ డిఎంకు వచ్చిన సమ స్యలను పరిష్క రిస్తామని ఆర్‌టిసి కడప డిపో మేనేజర్ డిల్లేశ్వ రరావు పేర్కొన్నారు. మంగ ళవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వ హిం చారు. దువ్వూ రుకు బస్ సౌకర్యం కల్పించాలి రామ్ మోహన్‌రెడ్డి కోరారు. కృష్ణాపురంలో స్టేజ్ పెట్టాలని పేర్కొన్నారు. ఒంగోలుకు ఎక్స్‌ప్రెస్ బస్ వేయాలి, విజయవాడ, కావాలి మీదుగా ఎక్స్‌ప్రెస్ బస్ వేయా లని కోరారు. చిత్తూర్‌కు బస్సులు పెంచాలని, టైమింగ్ అప్‌డేట్ చేయాలని తెలిపారు. శ్రీశైలంకు ఎక్స్‌ప్రెస్‌కు బదులు సూపర్ లగ్జరీ బస్ వేయాలని కృషన్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. సబ్ జైల్ దగ్గ బస్ షెల్టర్ ఆక్రమణను తొలగించాలని తెలిపారు. బస్ స్టేషన్‌లో వస్తువులను ఎంఆర్‌పి కంటే అధిక రేట్లకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికుడు కోరారు.

# డ్వామాలో బదిలీల జాతర

- పైరవీల కోసం ఉద్యోగుల పరుగులు
- కమిటీ కోసం కలెక్టర్‌కు ఫైల్
- ఐదేళ్ల నిబంధనతో బదిలీలు

**జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా)లో బదిలీల జాతర మొదలైంది. ప్రభుత్వం డ్వామా ఉద్యోగుల బదిలీల్లో మూడు, ఐదేళ్లు నిబంధన పాటించాలని ఆదేశించింది. ఈ నెల 22 నాటికి బదిలీలను పూర్తి చేయాలని సర్కులర్ జారీ చేసింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఉద్యోగుల బదిలీల నిమిత్తం ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. శారీరక, మానసిక క్రానిక్ అనారోగ్య సమస్యల బారిన పడిన ఉద్యోగులకు, స్పౌస్ ఉద్యోగులకు, వికలత్వ ఉద్యోగుల పరిస్థితులను పరిగణలోకి తీసుకుని పట్టువిడుపులు ప్రదర్శించాలని పేర్కొంది. జిల్లా వ్యాప్తంగా డ్వామా పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు రాజకీయ నాయకుల ప్రాపకం కోసం పరుగులు తీస్తుండడం గమనార్హం.**

**ప్రజాశక్తి - కడప ప్రతినిధి**

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఉద్యోగుల బదిలీలకు కసరత్తు చేస్తోంది. నీటి యాజమాన్య సంస్థ జిల్లా ఉన్నతాధికారులు బదిలీల (కన్సాలిడేట్ రిపోర్టు) జాబితాను సిద్ధం చేసుకునే పనుల్లో నిమగ్నమైంది. 2023లో బదిలీలు చేపట్టిన నేపథ్యంలో మూడు, ఐదేళ్లు నిండిన ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. జిల్లా పరిధిలోని 35 మండలాల పరిధిలో 350 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో మూడు, ఐదేళ్లపాటు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సెగ్రిగేషన్ చేయడంలో నిమగ్నమైంది. మూడు, ఐదేళ్లు నిండిన ఉద్యోగులు, స్పౌస్, శారీరకంగా, మానసిక క్రానిక్ రోగాల బారిన పడిన ఉద్యోగుల వివరాలను సేకరిస్తోంది. వారి బదిలీల విషయంలో నిబంధనల్ని పరిగణలోకి తీసుకోవాలని పేర్కొంది. సొంత మండలాలో ఉపాధి హామీ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల బదిలీలను తప్పనిసరి చేసింది. డ్వామా పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు తమకు అనుకూలమైన మండలాలకు బదిలీలు చేయించుకోవడానికి ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోగాలకు సిద్ధమయ్యారు. జిల్లా కేంద్రంలోని ఉద్యోగుల్లో 20 మంది సిఫారసు లేఖలకు పరుగులు తీస్తున్నట్లు సమాచారం. పలువురు ఉద్యోగులు తమ కుటుంబీకులకు, బంధువులకు తెలిసిన రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు, పలుకుబడి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల సిఫారసు లేఖలు పొందిన కొంతమంది ఉద్యోగులు ధీమాగా ఉన్నారు. ఎటువంటి పలుకుబడి లేని ఉద్యోగులు తమ పనితీరు, నిబంధనలను నమ్ముకుని బదిలీ ఎక్కడికి వస్తే అక్కడికి వెళ్లే ఆలోచనల్లో ఉన్నట్లు కనిపిస్తోంది.

### క్లాప్ డ్రైవర్లకు
## రూ.26 వేలు వేతనం ఇవ్వాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

మాట్లాడుతున్న మనోహర్

జిల్లావ్యాప్తంగా క్లాప్ బండ్ల డ్రైవర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధక్షులు మనోహర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్, జిల్లా కోశాధికారి ఎస్. గోపి మాట్లాడుతూ ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, కడప ప్రాంతాల్లో రెడ్డి, పావని ఏజెన్సీ ద్వారా నడిచేవని గుర్తు చేశారు. వీరు సరిగా జీతాలు ఇవ్వని బండ్లను ప్రొద్దుటూరులో మున్సిపాలిటీ వారు నిర్వహించే వారన్నారు. రెడ్డి బండ్లను కార్పొరేషన్ వారు నిర్వహించారన్నారు. కొన్ని బండ్లు సాయి పావని ద్వారా నడుపుతున్నారని తెలిపారు. పిఎఫ్, ఇఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదన్నారు. వీటిమీద లేబర్ కోర్టులో కేసు నడుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్, జిల్లా అధికారులు క్లాప్ డ్రైవర్లకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సరిగా నడపని బండ్లను ప్రభుత్వం నడపాలని డిమాండ్ చేశారు. క్యాజువల్ లీవ్స్, వీక్లి సెలవులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్దతు ధరతో శనగ, మినుములు కొనుగోలు

**ప్రజాశక్తి - కడప**

జిల్లాలో పండించిన శనగ, మినుములను రైతుల నుండి మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుందని, జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెసి అదితి సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో శనగ, మినుములు పండించిన, ఇ క్రాప్ చేయించుకున్న రైతుల నుంచి ప్రభుత్వం శనగ క్వింటాల్ రూ. 5,650, మినుములు క్వింటాల్ రూ. 7400 మద్దతు ధరతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నాఫెడ్/ఎన్‌సిసిఎఫ్ వారి అధ్వర్యంలో కొనుగోలు చేయడానికి ఏపి మార్క్‌ఫెడ్ అనుమతి ఇచ్చిందన్నారు. రైతులు రైతు సేవ కేంద్రంలో పేర్లను నమోదుచేసుకోవాలని కోరారు. .జిల్లాలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని ఈనెల 19 నుంచి ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. రైతు సోదరులు తమ పంటను ఇంటి దగ్గరే శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాలని పేర్కొన్నారు. తేమశాతం 12 శాతం లోపల ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులు వారి పంటను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాన్నారు. మరిన్ని వివరాలకు ఎం. పరిమళజ్యోతి, జిల్లా అధికారి ఎపిమార్క్ ఫెడ్ కార్యాలయంలో కానీ, కంట్రోల్ రూమ్ 7095621491కు కాల్ చేసి సంప్రదించవచ్చని జెసి పేర్కొన్నారు.

## జిల్లా పేరు మార్పుపై హర్షం

**ప్రజాశక్తి - కడప అర్బన్**

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహచర మ ంత్రివర్గం వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్పు చేయడం పట్ల టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ద్వారకా నగర్‌లోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి పట్ల తమకు గౌరవం ఉందని పేర్కొన్నారు. అందుకే సిఎం చంద్రబాబు వైఎస్ పేరు అలాగే ఉంచుతూ కడప జిల్లా పేరు కొనసాగేలా చేశారని తెలిపారు. ఈ మార్పును అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజలు స్వాగతిస్తున్నారని చెప్పారు. వైసిపి వారు కూడా స్వాగతిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు. వైసిపి అధికారంలోకి రాగానే కడప పేరును తొలగించడం దురదృష్టకరమని చెప్పారు. జిల్లా పేరు మార్పుకు కృషిచేసిన ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి-కడప సిటీ :** గుంటూరులోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ 2025-26 అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు గుంటూరులోని గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ కేటగిరీలలో అగ్నివీర్‌ల యొక్క నియామకం కోసం రిజిస్ట్రేషన్‌ను www.joinindianarmy.nic.in ద్వారా చేయవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈ ఏడాది ఏప్రిల్ 10గా నిర్ణయించారు. ప్రస్తుతం ఒక అభ్యర్థి అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (సిఇఇ)ను మొదటి సారిగా తెలుగుతో సహా 13 వేర్వేరు భాషలలో నిర్వహించబడుతోంది. ఎన్‌సిసి ఎ, బి, సి సర్టిఫికేట్ హోల్డర్లు, అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు మరియు అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఐఐటి, డిప్లొమా అర్హత సాధించిన అభ్యర్థులకు బోనస్ మార్కులు కూడా ఇస్తారని పేర్కొన్నారు. గుంటూరు, కర్నూలు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ అసిస్టెంట్, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఆటోమేటెడ్ విధానంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. అగ్నివీర్‌గా సైన్యంలో చేరేందుకు నిర్వహిస్తున్న రిక్రూట్‌మెంట్ కోసం ఎక్కడా ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదని అభ్యర్థులు గుర్తించుకోవాలని గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయం వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు విజయజ్యోతి

### విద్యుత్ భారాలపై
## చిత్తశుద్ధితో వ్యవహరించాలి

**ప్రజాశక్తి - కడప**

విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి అన్నారు. మంగళవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎపి ట్రాన్స్ కోకు 2014-19 కాలానికి సంబంధించి రూ.1050 కోట్లకు పైగా మిగులు వచ్చిందని, ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు ఛార్జీలు తగ్గించబోతున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా రూ.15,485 కోట్లు అదనంగా సర్దుబాటు భారాన్ని ప్రజలపై వేసిందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్దుబాటు ఛార్జీలను రద్దు చేయాలని, విద్యుత్ భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని విమ ర్శిం చారు. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దాని ప్రయో జనాలు ప్రజలకు చేరవేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరు గుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారు, ఇంకా ఈ దోపిడీ ఎంత కాలం కొనసాగుతుంది ఆమె ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో అమల్లోకి తీసుకురానున్న లోక్‌సభలో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై మాట్లాడుతూ కేంద్రం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తుందన్నారు. దేశ వనరులు, పాలనలో అన్ని రాష్ట్రాలకు సమన్యాయం ఉండాలని స్పష్టం చేశారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయడం వల్ల దక్షిణాదిలో ఎమ్మెల్యే సీట్ల సంఖ్య తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీనివల్ల దేశంలో సమన్యాయం లేకుండా పోతుందని చెప్పారు. విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్, కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీఖాన్, చిన్నకుళ్లాయప్ప, అశోక్‌రెడ్డి, రహమ తుల్లాఖాన్, సయ్యద్ గౌస్ పీర్, రఫీక్ ఖాన్, సిరాజుద్దీన్, గౌరీదేవి, షేక్ నీలం పాల్గొన్నారు.

## ఎపిజిబిని కడపలో కొనసాగించాలి

**ప్రజాశక్తి - కడప :** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతి రాజధానిని తరలించకుండా కడపలోనే కొనసాగించాలని మంగళవారం యూనియన్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, యూనియన్ నాయకులు మొహమ్మద్, గౌతమ్ డిసిసి అధ్యక్షురాలు ఎన్. డి. విజయజ్యోతికి వినతిపత్రం అందజేశారు. కడప జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలు, ఉద్యోగ అవకాశాలు, రైతులు, వ్యాపారవేత్తలకు సేవల మరింత అందుబాటులో ఉండేలా బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ సమర్థిస్తోంది అని ఈ సందర్భంగా విజయ్ జ్యోతి అన్నారు.

## పేదలకు సాయం చేయాలి

**ప్రజాశక్తి - కడప**



మహిళా కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సుభాన్‌బాషా

పవిత్ర రంజాన్ మాసంలో కుల, మతాలకు అతీతంగా పేదలకు సాయం చేయాలని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టి ట్యూషన్స్ అధినేత సుభాన్‌బాష పేర్కొన్నారు. కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఆయన కార్యాలయంలో మంగళవారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రతి సంవత్సరంలాగే 21,30 డివిజన్లలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రతి సంవత్సరం లాగే దుస్తులను, నగదును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో కుల మతాలకతీతంగా ప్రతి పేదవాడికి సాయం చేయాలని స్ఫూర్తితో ప్రతి ముస్లిం ముందుకు సాగాలని అలాగే కష్టాల్లో ఉన్న ప్రతి వ్యక్తిని సాయం చేయాలని సూచించారు. పేదవాడి ఆకలి దప్పికలను తెలుసుకొని సాయం అందించాలని చెప్పారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**ప్రజాశక్తి - కడప అర్బన్**

సరుకులు పంపిణీ చేస్తున్న జెకె యూత్ సభ్యులు

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జెకె యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో 20 పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంగళవారం జెకె వెల్ఫేర్ సొసైటీలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నాయకులు బిట్టా శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ధనికులు పేదలకు సంపాదనలో కొంత భాగం ఖర్చు చేయాలని, జకాత రూపంలో దానధర్మాలు చేయాలని ఉందన్నారు. కుల, మతాలకతీతంగా పేదలను ఆదుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా రంజాన్ మాసంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న పటాన్ ఖాదర్‌బాషా సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో అమీన్, మస్తాన్ పాల్గొన్నారు.

### హైపవర్ కమిటీ రిపోర్ట్‌ను
# బహిర్గతం చేయండి

- కనీస పింఛను రూ.9వేలు ఇవ్వకపోతే పిఎఫ్ ఆఫీస్ ముట్టడిస్తాం
- ధర్నాలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి

పిఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పెన్షనర్లు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

పెన్షనర్ల సమస్యలపై గతంలో బిజెపి ప్రభుత్వం వేసిన హై పవర్ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని, కనీస పింఛను రూ. 9వేలు ఇవ్వాలని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కడప పిఎఫ్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపిఎస్ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. పెన్షనర్స్ సమస్యలపై ఢిల్లీలో గత నెలలో జంతర్ మంతర్ దగ్గర మూడు రోజులపాటు ధర్నా నిర్వహించిన సందర్భంలో కేంద్ర మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లామని చెప్పారు. త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు ఏ మాత్రం పరిష్కరించలేదని పేర్కొన్నారు. ఇవాళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు మొదలుకుని గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో ఇపిఎస్ పెన్షనర్స్‌కు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తే ఏ రకంగా బతుకుతారని ప్రశ్నించారు. ధరలు పెంచిన ప్రభుత్వం పెన్షన్ పెంచాల్సిన బాధ్యత లేదా అన్నారు. ఆరు నెలలకు ఒకసారి డిఎ చెల్లించాలని, కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలని, పెన్షనర్ దారులకు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని చెప్పారు. ఇఎస్ఐ ద్వారా వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. పెన్షనర్స్ సమస్యలపై రానున్న రోజుల్లో ఆందోళన, పోరాటాలకు శ్రీకారం చుడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ధర్నాలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సాంబశివారెడ్డి, హరిచంద్రారెడ్డి, బ్రహ్మం, కులాయప్ప, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, బాలబాయన్న, వెంకటేశ్వర్లు, శివారెడ్డి, పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించాలి

మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

**ప్రజాశక్తి - బద్వేలు**

గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరించాలని, వాలంటీర్ల వ్యవస్థపై అసెంబ్లీలో సాంఘిక సంక్షేమం, సచివాలయం, వార్డు వాలంటీర్ల వ్యవస్థలు శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఎపి గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి గ్రామ వార్డు వాలంటీర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి వెంకట్, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబులు సంయుక్తంగా మాట్లాడారు. ఎన్నికల ముందు టిడిపి కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని, రూ. 5 వేల నుంచి రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారం చేపట్టి పది నెలలు గడుస్తున్నా వాలంటీర్ల వ్యవస్థ పట్ల సరైన నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వాలంటీర్ల వ్యవస్థను పునరుద్ధరిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న వాలంటీర్లను నిరాశ పరుస్తూ మంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్లు విధుల్లో లేరని పేర్కొన్నారు. ఒక వేళ వారు ఉండి ఉంటే తమ ప్రభుత్వం ఆలోచన చేసేందనిచెప్పడం సరైంది కాదని చెప్పారు. రాష్ట్రంలో 2,26 వేల మంది విద్యావంతులైన యువకులు వాలంటీర్లుగా తమ సేవలను గత ఐదేళ్లలో కొనసాగారని పేర్కొన్నారు. వాలంటీర్లను వీధుల్లోకి నెట్టి నిరుద్యోగుల ఉసురు తగిలేలా చేసుకోవద్దని, తక్షణమే వాలంటీర్ల వ్యవస్థపై తగు నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో గ్రామ వార్డు వాలంటీర్ అందర్నీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఏపీ గ్రామ, వార్డు వాలంటీర్స్ యూనియన్ పట్టణ నాయకులు షేక్ షంషుద్దీన్ పాల్గొన్నారు.

# భానుడి భగభగలు

- పెరిగిన ఎండ తీవ్రత
- వేసవి తాపానికి అల్లాడుతున్న ప్రజలు
- 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

**ప్రజాశక్తి- పులివెందుల టౌన్**

భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. పెరిగిన ఎండ తీవ్రత ఎన్నడు లేని విధంగా 40 డిగ్రీలకు ఉష్ణోగ్రత చేరుకుంది. మార్చి ప్రారంభం నుంచి జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. భానుడు భగభగలు తారా స్థాయికి చేరాయి. మంగళవారం జిల్లాలో అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వేసవి తాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. ఎండను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫిబ్రవరి మూడు, మార్చి మొదటి, రెండో వారాల్లో భానుడి భగభగలు మొదలై ప్రస్తుతం ఎండ తీవ్రత పెరిగింది. వారం రోజుల నుంచి ఎండ తీవ్రరూపం దాల్చింది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. జిల్లాలో గతేడాది ఇదే సమయానికి పగటి పూట అత్యధికంగా 38 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా ప్రస్తుతం 40 డిగ్రీలకు చేరుకుంది. మైదుకూరులో అత్యధికంగా 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లా వ్యాప్తంగానూ అదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల ఎండ సెగ తీవ్ర స్థాయిలో కనిపించింది. ఎండ ధాటికి తట్టుకోలేక నగరంలో మధ్యాహ్నం పూట రోడ్ల మీద జన సంచారం పలుచబడింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్ల మీద జనం చాలా తక్కువగా కనిపించారు. అత్యవసర పనుల విషయంలో మినహాయించి మిగతా సందర్భాల్లో రోడ్ల మీదకు వచ్చేందుకు జనం జంకే పరిస్థితి ఏర్పడింది. పులివెందుల ప్రధాన కూడలలో మధ్యాహ్నం పూట నిర్మానుష్యంగా కనిపించాయి. జిల్లాలోని ప్రధాన పట్టణాలు, నగరాల్లోనూ అదే పరిస్థితి కనిపించింది. అవసరమై రోడ్ల మీద తిరిగేవారు ఎక్కువగా చెట్ల నీడను ఆశ్రయిస్తూ కనిపిస్తున్నారు.

ఎండ తీవ్రతతో నిర్మానుష్యంగా మారిన రోడ్డు

**ఎక్కువ ప్రమాదం ఎవరికంటే**

ఎండ సమయంలో బయట ఎక్కువగా తిరగడం వల్ల పిల్లల్లో ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని వైద్యులు అంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, క్రీడాకారులు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. దీర్ఘకాలక వ్యాధులు, స్థూలకాయం ఉన్నవారు, మద్యం ఎక్కువగా తీసుకునే వారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

**జాగ్రత్తలు తప్పవంటున్న నిపుణులు**

ప్రజలు బయట తిరిగే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వడదెబ్బ వంటివి తగలకుండా నీటిని ఎక్కువగా తీసుకుంటూ సాధ్యమైనంత వరకు నీడలో ఉండాలని సూచిస్తున్నారు. వడదెబ్బ తగిలిన తరువాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదని, చల్లని నీడలో విశ్రాంతి తీసుకోవాలని అంటున్నారు. బయట తిరిగే సమయంలో తలకు టోపీ పెట్టుకోవాలని, గొడుగు వాడాలని, రోజుకు ఐదు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని, ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలని, శరీరంలో నీటి శాతాన్ని పెంచుకునేందుకు పుచ్చకాయ, కొబ్బరి నీళ్లు తాగాలని, వదులైన కాటన్ దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు.

**పుచ్చకాయల వ్యాపారం జోరు**

భానుడి భగభగలకు ప్రజలు శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. షరబత్ బత్తాయి, చెరకు రసాలతో తోపుడు బండ్లు రోడ్లపైకి వచ్చేస్తున్నాయి. జాతీయ రహదారి పక్కన కొబ్బరి బోండాలు అమ్ముడుపోతున్నాయి. గ్రామాల్లో గిరాకీ బాగుంటుందని ఐస్క్రీం విక్రయిస్తున్నారు. వీటితో పాటు పుచ్చకాయల వ్యాపారం జోరుగా సాగుతోంది.

**ఒఆర్ఎస్ తీసుకోవాలి..**

ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువైపోతుంది. అందువల్ల ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలి.ఒఆర్ఎస్ ద్రావణం అందుబాటులో ఉండాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో గర్భిణులు బయటికి రావాలంటే గొడుగు సహాయం తీసుకోవాలి, మజ్జిగ, పండ్ల రసం ఎక్కువగా తీసుకోవాలి.

-డాక్టర్ సుకన్య, వైద్యాధికారి

## శ్రీగణేష్ ఆస్పత్రిలో ఉచిత ఊపిరితిత్తుల పరీక్షలు

**ప్రజాశక్తి - కడప అర్బన్**

నగరంలోని శ్రీ గణేష్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో కడప అమీన్ పీర్ దర్గా వద్ద ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర క్లినిక్ ప్రాంగణంలో ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ పరిటాల నిఖిల్ ఉచిత ఊపిరితిల పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికి సలహాలు సూచనలు అందజేశారు. ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ ఎం.నాగార్జున, డాక్టర్ సూర్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## 23న నెలనెలా సీమ సాహిత్యం

**ప్రజాశక్తి- కడప అర్బన్ :**యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 142వ సదస్సును ఈ నెల ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 142వ సదస్సులో 'తిరుమల దృశ్య కావ్యం - పర్యాటక విశేషాలు' అనే అంశంపై తిరుపతికి చెందిన పాత్రికేయులు ఎ.రాఘవ శర్మ ప్రసంగిస్తారని తెలిపారు.

కూలీల వివరాలను తెలుసుకుంటున్న ఎంపిడిఒ వెంకటరమణ

## సమస్యలపై ప్రత్యేక దృష్టి : ఎంపిడిఒ

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా కార్యదర్శులు ప్రత్యేక కృషి చేయాలని ఎంపిడిఒ వెంకటరమణ ఆదేశించారు. మండల పరిధిలోని బి.కొత్తపల్లె పంచాయతీలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏపిఒ చంద్రశేఖర్, ఉపాధి సాంకేతిక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇకెవైసి చేయించుకోవాలి

**ప్రజాశక్తి - వేంపల్లె**

రేషన్ కార్డుదారులు ఆయా డీలర్లు వద్ద ఇకెవైసి చేయించుకోవాలని తహశీల్దార్ హరినారాయణ సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన డీలర్లతో సమావేశమయ్యారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇకెవైసిని డీలర్లు పూర్తి చేయాలని కోరారు. గతంలో ఇకెవైసిని కొంతమంది మాత్రమే చేసుకున్నారని పేర్కొన్నారు. రేషన్ కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ ఇకెవైసి చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. చేయించుకోని వారి జాబితా డీలర్లు వద్ద ఉందని తెలిపారు. రేషన్కు వచ్చినప్పుడు కార్డుదారులకు ఇకెవైసిపై తెలియజేయాల్సిన బాధ్యత డీలర్లదే అన్నారు. సకాలంలో పూర్తి చేయాలని తహశీల్దార్ డీలర్లను ఆదేశించారు.

వరి పంటను పరిశీలిస్తున్న ఎఒ మ్యాగీ

## భూ ఆధార్ కోసం రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ప్రజాశక్తి - చాపాడు**

విశిష్ట సంఖ్య కోసం రైతులు భూ ఆధార్ రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని ఎఒ మ్యాగీ సూచించారు. మండల పరిధిలోని మదురు గ్రామంలో మంగళవారం పొలంపిలుపులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యాగీ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తారన్నారు. తద్వారా ప్రభుత్వ పథకాలు, రాయితీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి దోహద పడుతుందన్నారు. భూ యజమానులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధించిన పథకాలు పొందాలంటే ఈ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలిపారు. రబీ సీజన్లో సాగులో ఉన్న వరి పంటను పరిశీలించి, ఎరువుల తగు మోతాదు వరకే వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విఎఎ లక్ష్మణ్, జడ్బిఎన్ఎఫ్ సిబ్బంది వెంకటేశ్వర్రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పుస్తకాలను అందజేస్తున్న ఎఒ వెంకటకృష్ణారెడ్డి

## పథకాలను రైతులకు చేరువ చేయాలి

**ప్రజాశక్తి - ముద్దనూరు**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే పథకాలను రైతులకు చేరువ చేయాలని ముద్దనూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య సిబ్బందికి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో మంగళవారం ఎడిఎ ఆధ్వర్యంలో ఎఒ వెంకట కృష్ణారెడ్డి క్షేత్రస్థాయి సిబ్బందితో పథకాల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ, ఎఒ మాట్లాడుతూ ప్రభుత్వ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పంట నమోదు సోషియల్ ఆడిట్ గ్రామ సభల ఫోటోలు, వీడియోలను ఉన్నతాధికారులకు వివరాలు పంపాలన్నారు. రైతు రిజిస్ట్రీ కానీ వారిని గుర్తించి చేయాలన్నారు. రాయితీ ద్వారా ఇచ్చే పివిసి పైపులు కుటుంబంలో ఒకరికి మాత్రమే రూ.15వేలు రాయితీ ఇస్తున్నదన్నారు. పంటకోత ప్రయోగాలకు సంబంధించిన ఫారాలను అందజేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం పాడి పంటలు మాసపత్రిక పుస్తకాలను సిబ్బందికి అందజేశారు.

## సమన్యాయం చేయడమే లక్ష్యం

- సచివాలయ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు రాఘవేంద్ర

**ప్రజాశక్తి - వేంపల్లె**

వేంపల్లె మండల సచివాలయ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా రాఘవేంద్ర ఎన్నికయ్యారు. స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో సచివాలయ పంచాయతీ కార్యదర్శుల సంఘ ఎన్నికలు ఎంపిడిఒ కుళాయమ్మ, ఇఒపిఆర్డి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడిగా రాఘవేంద్ర, ఉపాధ్యక్షుడిగా వీరాంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా ఉపాధ్యక్షురాలిగా గౌరీ, కోశాధికారిగా రమేశ్వర్, జనరల్ సెక్రటరీగా నరసయ్య, అదనపు సెక్రటరీగా మహేష్, గౌరవ సలహాదారులుగా లలిత, అనిత కుమార్, లక్ష్మయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా నాగార్జున, వెంకట చరణ్ కుమార్, శ్రీలత, లలిత, వరప్రసాద్, కొండయ్య ఎన్నికయ్యారు. అనంతరం రాఘవేంద్ర మాట్లాడుతూ తనకు ఈ అవకాశం ఇచ్చిన కార్యదర్శులందరికీ అభినందనలు తెలిపారు. సమిష్టిగా ఉండి ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయడమే లక్ష్యమన్నారు. పంచాయతీ కార్యదర్శులకు అనేక రకాల సర్వే పేరుతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పని భారం తగ్గించాలని ఎంపిడిఒ కుళాయమ్మకు వినతిపత్రం అందజేశారు. కార్యవర్గ ఎన్నికలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న సచివాలయ కార్యదర్శులు

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా..!

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ఖాజీపేట మండల పరిధిలో పెన్నా, కుందూ నదీ పరివాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా విచ్చలవిడిగా సాగుతోంది. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన ప్రభుత్వ శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. రెవెన్యూ, మైన్స్, పోలీస్ శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించడంతో ఇసుక అక్రమ రవాణాకు సులువుగా అవకాశం ఏర్పడింది. ప్రతినిత్యం తెల్లవారుజామున పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా ఏటూరు, కమలాపురం మార్గాల ద్వారా పెద్ద ఎత్తున తరలిపోతోంది. ఇసుక అక్రమ రవాణా అధికారుల కళ్ల ముందే జరుగుతున్నా చూస్తూ ఉండిపోతున్నారే తప్ప, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక ఉచితం పేరుతో అక్రమంగా తరలిస్తూ కొన్ని ప్రాంతాల్లో డంపింగ్ చేస్తున్నారు. అక్కడి నుంచి టిప్పర్ల ద్వారా సరిహద్దు ప్రాంతాలకు తరలిస్తూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. మట్టి ఇసుక అక్రమ రవాణాకు ప్రభుత్వ శాఖల అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని, పైగా ఇసుక మాఫియా వాళ్లతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పూర్తిగా పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మైన్స్ అధికారులు అయితే ఖాజీపేట వైపు అస్సలు ఏమాత్రం తొంగి చూడడం లేదనే విమర్శలున్నాయి. ప్రభుత్వ శాఖల్లోని కిందిస్థాయి సిబ్బంది సహకారంతోనే ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రీచ్ వద్ద నుంచి కాకుండా ఎక్కడపడితే అక్కడ నుంచి ఇసుక తరలిస్తున్నారు. ట్రాక్టర్లు వరస కట్టి సామర్థ్యానికి మించి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేయడం గానీ, జరిమానాలను విధించడం కానీ చేయడంలేదని ప్రజలు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది. లేకపోతే నదులలోని పంప్ స్కీంల మోటర్లకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. భూగర్భ జలాల మోటర్లకు ప్రమాదం ఏర్పడినట్లేనని కుందు, పెన్నా నది పరివాహక ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# కుంటి సాకులు చెబుతున్న టిడిపి నేతలు

మాట్లాడుతున్న వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి

**ప్రజాశక్తి - వేంపల్లె**

వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు కూటమి నేతలు కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని వైసిపి మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో వేంపల్లెలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రూ.2.20 కోట్లతో ఆర్‌టిసి బస్టాండ్‌ను నిర్మించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చి ఏడాది అవుతున్నా ప్రారంభం కోసం కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. టిడిపి నాయకులు ఇద్దరు అధిపత్య పోరులో బిజీగా అభివృద్ధి పనులు ప్రారభించకుండా వైసిపిపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు బజారును కూడా వినియోగంలోకి తీసుకురాలేక పోతున్నారని తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలేదన్నారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో వేంపల్లి మండలంలో సుమారు రూ.600 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి 15 రోజులకు ఒకసారి వస్తుంటాడన్నారు. కాని పూర్తయిన బస్టాండును ప్రారంభించడంపై దృష్టి పెట్టక పోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల ఉపాధ్యక్షుడు మునీర్, రవిశంకర్ గౌడ్, వైసిపి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కటిక చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కార్యదర్శి కమతం రాజా, సునీల్ పాల్గొన్నారు.

# రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక సరికాదు

అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న మాలమహానాడు నాయకులు

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రభుత్వానికి అందజేసిన రాజీవ్ రంజన్ మిశ్రా నివేదిక సరైంది కాదని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ తెలిపారు. మంగళవారం స్థానిక పాత బస్టాండు సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎస్‌సిలను రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ తప్పుడు నివేదికతో వర్గీకరించడం అన్యాయమన్నారు. ఆ సర్వే లోపభూయిష్టంగా ఉందని ఫిర్యాదులు ఉన్నాయన్నారు. కొత్తగా పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని కులగణను చేపట్టాలని సూచించారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు సర్వేలను పరిగణలోనికి తీసుకోకుండా చేయా లన్నారు. 1996లో జస్టిస్ రామచంద్ర కమిషన్ నియమిస్తే 1997లో నివేదిక ఇచ్చిందన్నారు. ప్రస్తుత కమిషన్ అతి తక్కువ సమయంలో పూర్తి చేయడంలో తప్పుల తడక అనడంలో సందేహం లేదన్నారు. ఏక సభ్య కమిషన్ మరోసారి సమీక్ష జరిపి సరైన సర్వే తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాత్రి లక్ష్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడెం చెరువు సంపత్‌కుమార్, మాలల పరిరక్షణ కడప జిల్లా ఇన్‌ఛార్జి పందిటి మోహన్, హ్యూమన్ రైట్స్ మేకల వెంకటన్న, శ్రీపతి భాస్కర్, దళిత సైన్యం మోటకట్ల ఆశీర్వాదం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పట్టణ అధ్యక్షులు జె పవన్, సాత్రి శేఖర్, రాబర్ట్ కుమార్ పాల్గొన్నారు.

**రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో..**

ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని స్థానిక పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. కూటమి ప్రభుత్వం రాజకీయ పబ్బం కోసం దళితుల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ప్రజలకిచ్చిన హామీలు, సూపర్‌సిక్స్ పథకాలు, శాంతిభద్రతలపై కూటమి ప్రభుత్వం మొదట దృష్టి పెట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సమస్యలను దృష్టి మళ్లించేందుకు ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మురళి ప్రసాద్, మాలల పరిరక్షణ సమితి జిల్లా ఇన్‌ఛార్జి పందిటి మోహన్, పెరుమల నాగరాజు, ఎస్‌సి రైట్స్ చంద్రబాబు, మాల మహానాడు సాత్రి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ముగ్గురాయి మైనింగ్ తవ్వకాల్లో కూలీ మృతి

మట్టిలో కూరుకు పోయిన మృతదేహాన్ని వెలికి తీస్తున్న కూలీలు, బంధువులు, రామచంద్ర, (ఫైల్‌ఫొటో)

**ప్రజాశక్తి - వేంపల్లె**

మండలంలోని కత్తులూరు గ్రామ సమీపంలో చేపట్టిన ముగ్గురాయి మైనింగ్ తవ్వకాల్లో చిట్టిబోయిన రామచంద్ర (57) అనే వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. టిడిపికి చెందిన (పులివెందుల) వ్యక్తి వేంపల్లె మండలంలోని కత్తులూరు గ్రామ సమీపంలోని నందిపల్లి పొలాల్లో ఇటీవల ముగ్గురాయి మైనింగ్ తవ్వకాలు చేపడుతున్నారు. వేముల మండలం అమ్మయ్యగారిపల్లెకు చెందిన చిట్టిబోయిన రామచంద్రతోపాటు మరి కొందరు కూలీలు మైనింగ్ పనులు చేసేందుకు కత్తులూరు గ్రామ సమీపంలోని ముగ్గురాయి మైనింగ్ వద్దకు వెళ్లారు. మైనింగ్‌లోకి దిగి పనులు చేస్తుండగా మట్టి పెళ్లలు పెకిలి పడు తుండడంతో కూలీలు పైకి రాగా రామచంద్ర లోపలినే ఉండిపోయాడు. ఆయనపై మట్టి పడడంతో అందులో కూరుకుపోయాడు. మట్టిలో కూరుకుపోయిన రామచంద్రకు ఊపిరి ఆడక మృతి చెందినట్లు తోటి కూలీలు తెలిపారు. రామచంద్ర బంధువులకు సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మట్టిలో కూరుకుపోయిన మృతదేహాన్ని వెలికి తీశారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సిఐ సురేష్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని కూలీలను అడిగి తెలుసుకున్నారు. మైనింగ్ వారు మృతి చెందిన కూలీకి నష్ట పరిహారం ఇవ్వాలని, లేకపోతే ఇక్కడే మృతదేహాన్ని పూడ్చి పెడతామని రామచంద్ర బంధువులు చెప్పడంతో.. మైనింగ్ చేసే యాజమాన్యం పరిహారం ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మృతుడికి భార్య గంగదేవి, ఇద్దరు పిల్లలున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తామని సిఐ చెప్పారు.

**విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ తవ్వకాలు :** మండలంలో అక్రమ మైనింగ్ తవ్వకాలు విచ్చలవిడిగా జరుగుతున్నా.. సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పలువురు మృత్యువాత పడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్ పనులు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ మైనింగ్‌పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని పలువురు సూచిస్తున్నారు.

## ఎస్‌వి డిగ్రీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

నిరసన తెలుపుతున్న నాయకులు

**ప్రొద్దుటూరు :** గీతాశ్రమంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ, పిజి కళాశాలపై చర్యలు తీసుకోవాలని, అక్రమ మార్గంలో అటానమస్ న్యాక్ గుర్తింపు పొందిన కళాశాలపై వెంటనే చర్యలు తీసు కోవాలని విద్యార్థి యువ జన సంఘాల నాయకులు కోరారు. ఆ మేరకు మంగళవారం వారు స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని శ్రీకృష్ణ గీతాశ్రమం నకిలీ అగ్రిమెంట్లతో 99 ఏళ్లకు గంగాధర గిరిస్వామి సంతకంతో తప్పుడు రిజిస్ట్రేషన్ పొంది అధికారులను బురిడీ కొట్టించి అటానమస్ గుర్తింపు పొందారని ఆరోపించారు. కొన్నేళ్లుగా వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ హోదాలో హరి నారాయణ అనేక విధాలా ఆశ్రమ ఆస్తులను తన సొంత ఆస్తులుగా భావిస్తూ మంత్రాంగం నడిపారన్నారు. యుజిసి నిబంధనల మేరకు బాడుగ బిల్డింగులకు న్యాక్ గుర్తింపుగాని అటానమస్ కాలేజీ గాని అనుమతి ఇవ్వరన్నారు. కార్యక్రమంలో విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల నాయకులు గడ్డం నరసింహులు మాదిగ, జగదీష్, జయరాజ్, బయన్న, ప్రతాపరెడ్డి, ఓబులేసు పాల్గొన్నారు.

**రాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు ప్రొద్దుటూరు**

**M.V.O.P.No. 169/2019**

Thitla Ramanamma, W/o Late Narasimhulu, aged about 51 years, Christian, residing at Door No.7/1668-3, Andhra Kesari Road, Proddatur Town and Mandal, Kadapa District. **...Claimant**

**Vs**

Sudha Balananda Reddy, S/o Muni Reddy, Hindu, aged 50 years, Owner of Sumo bearing No. AP02-BJ-2300, Residing at Gondipalli Village, Vemula Mandal, Presently residing at Bakarapuram Street, Pulivendula Town, Kadapa District. **...Respondent No.1**

ఈ నెంబరు M.V.O.P.No.169/2019ను పిటిషనరు తనకు జరిగిన ఆక్సిడెంట్ గురించి కాంపెంజేషన్ రూ.12,00,000/- కోరుచూ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వుంటువున్నారు. సదరు M.V.O.P. నందు ఒకటవ రెస్పాండెంటు అయిన నీవు ఎటువంటి ఆక్షేపణ వున్నా పై కోర్టులో తేది: 04.04.2025వ తేదీన పగలు 10గం॥ 30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేనంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

**వాయిదా తేది: 04/04/2025**

**//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//**

**శ్రీ మార్తల సుధాకర్ రెడ్డి**
**అడ్వకేట్, ప్రొద్దుటూరు.**

కరపత్రాలు విడుదల చేస్తున్న రఫిక్‌పాషా, డివైఎఫ్ఐ నాయకులు

## 21న మెగా రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

మార్చి 23న ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 21న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదానం శిబిరం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ఆ మేరకు మంగళవారం కరపత్రాలను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రఫిక్ పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఫిక్ పాషా మాట్లాడుతూ డివైఎఫ్ఐ ప్రముఖుల జయంతి, వర్ధంతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన వీరులు భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్ అన్నారు. వీరి త్యాగాల స్ఫూర్తితో యువత బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, సురేంద్ర, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సురేంద్ర, డివైఎఫ్ఐ నాయకులు జగన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

అడుగంటిన బోరును పరిశీలిస్తున్న సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

## తాగునీటి సమస్య పరిష్కారానికి మళ్లీ బోర్లు

**ప్రజాశక్తి - వేంపల్లె**

వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అడుగంటి పోయిన బోర్ల వద్ద మళ్లీ వేయాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆదేశించారు. పాపాగ్ని నదిలో ఉన్నతాగునీటి బోర్లను మంగళవారం ఆయన పరిశీలించారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లల్లో నీటి శాతం తగ్గిపోయింది. ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా జరగడం లేదని సిబ్బంది సర్పంచ్ దృష్టికి తెచ్చారు. ఆ మేరకు ఆయన ఎండిపోయిన బోర్లను పరిశీలించారు. తాగునీటిని సరఫరా చేసే సమయంలో వాటర్ స్కీం సిబ్బంది ఆయా ప్రాంతాలకు వెళ్లి తప్పక పరిశీలించాలని కోరారు. ప్రజలతో కూడా తాగునీటి ఇబ్బందులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హెచ్చరించారు.

## వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చడం హర్షణీయం

**ప్రజాశక్తి - వేంపల్లె**

వైఎస్ఆర్ జిల్లా పేరును వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం, అభినందనీయమని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1808లో కడప జిల్లా ఏర్పడిందన్నారు. 1812 వరకు సిద్ధవటం జిల్లా కేంద్రంగా ఉండేదన్నారు. 1812 నుంచి నేటి వరకు కడప జిల్లా కేంద్రంగా ఉందన్నారు. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలకు తొలి గడప దేవుని కడప అన్నారు. అందువల్ల కడప జిల్లా అని పేరు పెట్టారని వివరించారు. 2005 ఆగష్టు 19న ఇంగ్లీష్‌లో ఉన్న కడప అనే స్పెల్లింగును మార్చారని తెలిపారు. కడప జిల్లా వాసి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రమాదవశాత్తూ మరణానంతరం 2010 జులై 8న ఆయన జ్ఞాపకార్థం వైఎస్ఆర్ జిల్లాగా పేరు మార్చారని పేర్కొన్నారు. వైఎస్ఆర్ జిల్లా కాకుండా వైఎస్ఆర్ కడప జిల్లాగా పేరు పెడితే సమంజసంగా ఉంటుందని అటు రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం, ఇటు తిరుమల వేంకటేశ్వర స్వామి గుర్తుగా ఉభయ తారకంగా ఉంటుందని తనతో సహా జిల్లా ప్రజలు అనేకమంది ప్రభుత్వాన్ని కోరారని గుర్తు చేశారు. దీనిపై జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం కూడా జరిగిందని తెలిపారు.

**ఖాజీపేట :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్పు చేస్తూ ప్రకటన చేయడం శుభదాయకమని సన్నపల్లె తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కడప అంటే తిరుమల తొలి గడప అని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కడపని జిల్లా పేరులో పునరుద్ధరణ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రభుత్వ నిర్ణయం జిల్లా ప్రజల మనోభావాలను గుర్తించి మంచి నిర్ణయం తీసుకుందన్నారు.

## గడ్డివాములు, ట్రాక్టర్ ట్రాలీ దగ్ధం

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

మండలంలోని బిదనంచర్లలో ప్రమాదవశాత్తూ నిప్పు అంటుకుని నాలుగు గడ్డివాములు, ఒక ట్రాక్టర్ ట్రాలీ దగ్ధమైంది. మంగళవారం సాయంత్రం గ్రామ సమీపంలోని దొడ్డిలో గ్రామానికి చెందిన ప్రతాప్‌రెడ్డి, మునిరెడ్డి, నాగేష్‌రెడ్డికి చెందిన నాలుగు పెద్ద గడ్డివాములు, ట్రాక్టర్ ట్రాలీ దగ్ధమయ్యాయి. గడ్డివాముల సమీపంలోనే ట్రాక్టర్ ట్రాలీలో పశుగ్రాసం ఉండడంతో గ్రాసం, ట్రాలీ కాలిపోయింది. సమాచారం అందిం చినప్పటికీ అగ్నిమాపక సిబ్బంది రాకపోవడంతో నష్టపోయామని బాధితులు వాపోతున్నారు. దాదాపు రూ2.5 లక్షలు నష్టం సంభవించి ఉంటుందని బాధి తులు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

**మహారాజశ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కమలాపురం**

**ఓ.యస్.నెం. 71 /2024**

కుడుమల నారాయణ రెడ్డి, తండ్రి నాగిరెడ్డి, వయస్సు 50 సం॥లు, వ్యవసాయం, హిందూ, నివాసం వేంపల్లె టౌన్ & మండలం, వై.యస్.ఆర్. జిల్లా. **...వాది**

**వర్సెస్**

బొంమ్మెపల్లె చిన్న సిద్దారెడ్డి, మరణించినారు, ఆయన యొక్క వారసులు
1. బొంమ్మెపల్లె సుధర్శన్ రెడ్డి, తండ్రి బొంమ్మెపల్లె చిన్న సిద్దా రెడ్డి, వయస్సు 41 సం॥లు, వ్యవసాయం,
2. గూడ రాణి, తండ్రి బొంమ్మెపల్లె చిన్న సిద్దా రెడ్డి, వయస్సు 44 సం॥లు, గృహిణి,
పై అందరూ నివాసం డోర్ నెం.3-84, కదిరేపల్లి గ్రామం, యు.రాజుపాళెం పోస్టు, వి.యన్.పల్లె మండలం, వై.యస్.ఆర్. జిల్లా. **...ప్రతివాదులు నెం.2 & 3**

**నోటీసు**

పై నెంబరు గల దావాలో బొంమ్మెపల్లె చిన్న సిద్దా రెడ్డి గారిపై దావా డబ్బులు రాబట్టుకొనుటకు వాది సివిల్ కేసు దాఖలు చేసియున్నాడు. దావా విచారణలో వుండగా బొమ్మెపల్లె చిన్న సిద్దా రెడ్డి గారు మరణించినారు, ఆ తరువాత పై కేసులో ఆయన వారసులు అయిన మిమ్ములను చేర్చడం జరిగినది. మీరు నోటీసులు తీసుకొనకపోవడం వలన రాజశ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన కోరియున్నారు. కావున 27-03-2025 తారీఖున ఉదయం 10:30 గం॥లకు పై తెలిపిన కోర్టు యందు మీరు గానీ, మీ తరపున వకీలు గానీ, హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెయును లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

**వాయిదా తేది : 27-03-2025**

**యన్.చిన్నయ్య, జి.ఈశ్వర్‌రావు**
**న్యాయవాదులు, కడప. సెల్: 9949224906.**

**IN THE COURT OF THE HONOURABLE I DISTRICT JUDGE - CUM- MOTOR ACCIDDENT CLAIMS TIBUNAL, KADAPA**

**M.V.O.P.No. 60 /2023**

Kundella Subbarayudu, son of Subbaiah, aged 42 years, Hindu, working in Postal Department, resident of Z Kothapalli Village, Rekalakunta, Kadapa, YSR Kadapa District.

**...Petitioner/ Claimant**

**Vs**

Murali Earth Movers its Rep. by Y.Muralidhar Reddy, aged not known, but major, owner of the Tipper bearing AP31-TA-3760, resident of Ramanjaneyapuram, Chinna Chowk, Kadapa City, YSR Kadapa District.

**NOTICE**

The above named petitioner filed petition under Section 166 of M.V.Act claiming compensation of Rs.35,00,000/- against you and another. If you have got any objection you may appear before this court at 10.30 A.M., on 27-03- 2025 either in person or through an advocate and file your objections, if any. If you fail to do so the matter will be decided in your absence.

**//By Order of the Court//**

**N.CHINNAIAH,**
**G.ESWAR RAO**
**Advocates,**
**KADAPA.**
**Cell: 9949224906.**